క్లుప్తంగా

మంచినీటి ఇబ్బందులు లేకుండా చూడాలి



హెడ్‌వాటర్ వర్క్స్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

నరసాపురం: వేసవిలో మంచినీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. హెడ్‌వాటర్ వర్క్స్ కార్యాలయాన్ని ఆయన బుధవారం తనిఖీ చేశారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలించారు. ఆలమ్, క్లోరిన్ గ్యాస్ సిలండర్లను సమృద్ధిగా ఉంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం మంచినీటి చెరువులో 14 అడుగుల నీటి నిల్వ ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ ఆర్ రమేష్, ఏఈ వై.సునీల్ ఉన్నారు.

శెట్టిబలిజ సంఘం మండలకమిటీ నియామకం



సంఘం మండల కమిటీని అభినందిస్తున్న శ్రీనివాస్

పోడూరు: శెట్టిబలిజ సంక్షేమ సంఘం పోడూరు మండల నూతన కమిటీని నియమించినట్టు జిల్లా అధ్యక్షుడు కుక్కల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిటీ గౌరవాధ్యక్షుడిగా మామిడిశెట్టి భద్రయ్య, అధ్యక్షుడిగా బండి బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గుబ్బల ఈశ్వరరావు, కోశాధికారిగా జుత్తుగ శ్రీను, యూత్ అధ్యక్షుడిగా బాలం ప్రసాద్‌లు నియామితులయ్యారు. శెట్టిబలిజల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కుక్కల శ్రీనివాస్ సూచించారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కాశీకి సత్కారం



కాశీని సన్మానిస్తున్న దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎంపికైన సందర్భంగా పట్టణానికి చెందిన గాయత్రి స్మార్త పురోహిత సంఘ సభ్యుడు ఈరంకి కాశీని బుధవారం స్థానిక శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కాశీ నియామకం అభినందనీయమన్నారు. ఆలయ ఈఓ యాళ్ల సూర్యనారాయణ, గాయత్రి స్మార్త పురోహితన సంఘ సభ్యులు నేదునూరి శ్రీనువాసు, తనికెళ్ల శ్రీనివాసు, కడియాల శ్రీనివాసు, అర్చకులు కిష్టప్ప, పూర్ణయ్య, అనిల్, వీరబాబు, నిట్టల శైలజ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ల పంపిణీ



క్రికెట్ కిట్ అందిస్తున్న ఉమాబాల, గోపి

పాలకొల్లు అర్బన్: యువత క్రీడల్లో నైపుణ్యం సాధించి జాతీయ స్థాయి క్రీడాకారులుగా తయారవ్వాలని వైఎస్సార్ సీపీ నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల అన్నారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు కార్యాలయంలో బుధవారం యువతకు క్రికెట్‌లు అందజేసి మాట్లాడారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడల గోపి మాట్లాడుతూ మట్టిలోని మాణిక్యాలను వెలుగులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను సీఎం జగన్ నిర్వహించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, పార్టీ యువజన నాయకుడు గుడాల సాయిబాలాజీ, ఉచ్చుల స్టాలిన్ పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి

పోడూరు: రానున్న ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని పాలకొల్లు రూరల్ సీఐ కె.సతీష్ అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత ఆదేశాల మేరకు డీఎస్పీ వి.నారాయణ స్వామిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పోడూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో పలు గ్రామాల్లో పోలీసు సిబ్బంది ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై డి.రామ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండండి

నరసాపురం రూరల్: రానున్న ఎన్నికల నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని నరసాపురం తహసీల్దార్ నాదెళ్ల సాంబశివరావు, ఎస్సై గురవయ్యలు అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో నరసాపురం మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు, అవాంఛనీయ ఘటనలు జరిగే ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా, రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత

చీఫ్‌విప్ ప్రసాదరాజు

మొగల్తూరు: నియోజకవర్గంలో తాగునీటి అవసరాలు, రహదారుల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్నట్టు చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. బుధవారం మొగల్తూరు మండలం శేరేపాలెం గ్రామంలో రూ.17.5 లక్షలతో చేపట్టే ఓహెచ్ఆర్ ట్యాంకు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. 37 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందించారు. కొత్తపాలెంలో రూ.1.44 కోట్లతో నిర్మించిన సీసీ రహదారులను ప్రారంభించారు. గోగులమ్మ, వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మించిన కళావేదిక, సర్పంచ్ నాగలక్ష్మి మామ పేరిట రూ.3 లక్షల విరాళం ఇచ్చి నిర్మించిన ఆర్వో ప్లాంట్‌ను ప్రసాదరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికీ పైపులైన్‌లు, ఓహెచ్‌ఆర్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సర్పంచ్ లోకం నాగలక్ష్మి భర్త నానిలు కొత్తపాలెం గ్రామంలో డ్రెయిన్ల నిర్మాణంతో పాటు రూ.3 లక్షలు విరాళం అందించి ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తిరుమాని బాపూజీ, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఉప సర్పంచ్ ఆకన కోటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు నిప్పులేటి బోసు, కొత్తపల్లి నాగరాజు, బాబి, రేవు రాంబాబు, పాలా రాంబాబు, సరపల్లి సుబ్బరాజు, పడవల సత్యనారాయణ, రంగిశెట్టి ఏసు, వేగి బాబి, కర్రి ఏసుబాబు, కోడెల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులు

పెనుమంట్ర: గ్రామాల్లో అభివృద్ధి పనులన్నీ నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పూర్తిచేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశించారు. బుధవారం ఆయన పెనుమంట్ర మండలం మార్టేరు గ్రామంలో రూ.66.12 లక్షలతో నిర్మించిన సచివాలయం-1, -2 భవనాలను, రూ.20 లక్షలతో నిర్మించిన ఆరోగ్య కేంద్ర భవనాన్ని, రూ.23 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. మార్టేరు వద్ద రూ.36 లక్షలతో ఆచంట రోడ్డు నుంచి జగనన్న కాలనీకి వెళ్లే చించినాడ కెనాల్ రోడ్డు నిర్మాణానికి, చిన హరిజనపేటలో రూ.20 లక్షలతో చేపట్టే సీసీ డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ గ్రామాల్లో దీర్ఘకాలిక ప్రజా సమస్యలను ఎన్నింటినో పరిష్కరించామని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను చాలావరకు అమలుచేశామని చెప్పారు. గ్రామ సర్పంచ్ మట్టా కుమారి రాము అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ఈది అనిత, ఎంపీటీసీ సభ్యులు కర్రి అనురాధ, జోగిరెడ్డి, గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు చిర్ల సత్యనారాయణ రెడ్డి, కొవ్వూరి బాబ్జిరెడ్డి, ఉపసర్పంచ్ కర్రి వేణుబాబు, సొసైటీ అధ్యక్షుడు అల్లం భాస్కరరెడ్డి, మాజీ అధ్యక్షుడు వెలగల నారాయణరెడ్డి, కొవ్వూరి బ్రహ్మేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి విగ్రహావిష్కరణ

నెగ్గిపూడి గ్రామ పంచాయతీ పరిధిలో వనంపల్లి ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో ఎంపీటీసీ సభ్యురాలు పెనుగొండ లక్ష్మి దంపతుల విరాళంతో ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహాన్ని మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు ఆవిష్కరించారు. వనంపల్లిలో రూ.25 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి ధనలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు సత్తి విష్ణుకుమార్‌రెడ్డి, సత్తి వెంకటరెడ్డి, అల్లం భాస్కరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మొగల్తూరు : శేరేపాలెంలో ఓహెచ్ఆర్ నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన చీఫ్‌విప్ ప్రసాదరాజు



పెనుమంట్ర : మార్టేరులో సచివాలయం-1 భవనాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

నేడు కౌన్సిల్ అత్యవసర సమావేశం

నరసాపురం: నరసాపురం మున్సిపల్ అత్యవసర సమావేశం గురువారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ తెలిపారు. సభ్యులు విధిగా హాజరుకావాలని కోరారు.

పౌష్టికాహారంపై అవగాహన

పెనుగొండ: పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజరు టి.పోచమ్మ అన్నారు. బుధవారం సిద్ధాంతంలో కొబ్బరితోట పాలెం అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు యు.భారతి, ఎ.అరుణకుమారి, సీహెచ్ నాగమణి, ఎం సువర్ణకుమారి, గర్భిణులు, బాలింతలు, కిషోరబాలికలు పాల్గొన్నారు.

సాగునీటిని సక్రమంగా వాడుకోవాలి

యలమంచిలి: వంతుల వారీ విధానంలో సాగునీటిని సక్రమంగా వాడుకోవాలని నరసాపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఈద అనిల్‌కుమారి కోరారు. సాగునీటి వంతుల వారీ విధానం అమలును బుధవారం ఆమె శిరగాలపల్లి, పెనుమర్రు, కట్టుపాలెం, నారినమెరక, మట్లపాలెం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ దాళ్వా పంటకు ఎట్టి పరిస్థితుల్లో సాగునీటి ఎద్దడి రాకుండా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. రైతులు ఐకమత్యంగా ఉండి సాగునీటిని సక్రమంగా వాడుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి చిందులూరి దేవి మాట్లాడుతూ సాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవడానికి ప్రతి గ్రామంలో ఇరిగేషన్ లస్కర్, గ్రామ వ్యవసాయ సహాయకుడు, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌తో గ్రామ స్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రైతులు ఏ ఇబ్బంది వచ్చినా వారిని సంప్రదించాలన్నారు. వంతుల సమయంలో కొబ్బరి తోటలకు నీరు తోడవద్దని రైతులను కోరారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం



పోడూరు : జిన్నూరులో శంకుస్థాపనలో పాల్గొన్న గోపి, సర్పంచ్ మహాలక్ష్మి

పోడూరు: రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి అన్నారు. జిన్నూరు గ్రామంలో రూ.60 లక్షల ప్రభుత్వ నిధులతో సీసీ రహదారులు, సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి, ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సచివాలయ, వలంటరీ వ్యవస్థ ద్వారా సీఎం జగన్ పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా పరిపాలన చేస్తున్నారని చెప్పారు. మనమంతా జగన్‌కు అండగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, గ్రామ సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, మండల కన్వీనర్ పితాని చిన్నా, సొసైటీ చైర్మన్లు జక్కంశెట్టి అప్పాజీ, కలిదిండి గణపతిరాజు, వైస్ ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ జమ్ము మృత్యుంజయరావు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, ఎంపీటీసీలు కడలి పద్మావతి, భూపతిరాజు సరస్వతి, ఉపసర్పంచ్ కాటం రామదాసు, ఐవీ రామరాజు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు భూపతిరాజు సూర్పరాజు, కార్యదర్శి మీసాల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

దుష్ప్రచారం ఆ పార్టీ నైజం



నడిపూడిలో అభివాదం చేస్తున్న మాజీ మంత్రి



ఆసుపత్రికి తరలించాలని సూచిస్తున్న శ్రీరంగనాథరాజు

పెనుగొండ: మభ్యపెట్టడం, దుష్ప్రచారం చేయడం చంద్రబాబు, తన పార్టీ నాయకుల నైజమని, దీంతో అమాయకుల ప్రాణాలు సైతం తీస్తారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు విమర్శించారు. బుధవారం పెనుగొండ మండలం చినమల్లం, నడిపూడిల్లో ఎన్నికల శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని కోరారు. ఆచంట నియోజకవర్గంలో ఐదేళ్లలో అభివృద్ధి బాటలో పయనింపజేశామన్నారు. టీడీపీ, వైఎస్సార్ సీపీ హయంలోని అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు బేరీజు వేసుకోవాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు (పెద్ద), జెడ్పీటీసీలు పోడూరి గోవర్ధన, గుంటూరి పెద్దిరాజు, సర్పంచ్‌లు కడలి బేబీ అన్నపూర్ణ, యర్రంశెట్టి బుజ్జి, జక్కంశెట్టి శ్రీరాములు, సుంకర సీతారామ్, కార్పొరేషన్ల డైరెక్టర్లు పోతుమూడి రామచంద్రరావు, బొక్కా అరుణ, మామిడిశెట్టి కృష్ణవేణిలు చినమల్లం పార్టీ నాయకులు సరేళ్ల లాజరస్, పిల్లి రాంబాబు, డీఆర్‌సీ రాజు, సరేళ్ల సుధాకర్, కుడిపూడి సూర్యనారాయణ, నడిపూడి నాయకులు కేశవరపు గణపతి, పూరెళ్ల శ్రీను, కడలి శ్రీను, కామేశ్వరరావు, పూరెళ్ల వీరబాబు, రొక్కాల గాంధీలు పాల్గొన్నారు.

మనస్సు చాటుకొన్న శ్రీరంగనాథరాజు

చినమల్లంలో స్కూలు నుంచి వస్తూ ఓ విద్యార్థి కాలు సైకిల్ చక్రంలో ఇరుక్కుని తీవ్రంగా గాయపడడంతో తన కారులో ఆచంట ఆసుపత్రికి తీసుకెళ్లాలని ఎన్నికల శంఖారావంలో ఉన్న శ్రీరంగనాథరాజు నాయకులకు సూచించారు. అయితే, తామే ఆసుపత్రికి తీసుకెళతామని బంధువులు చెప్పడంతో అవసరమైతే వైద్యులతో మాట్లాడతానని, సాయం కావాలంటే తనను సంప్రదించాలని శ్రీరంగనాథరాజు కోరారు.

దేవుడి ఆదాయాన్ని మింగేసిన టీడీపీ పెద్దలు



కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

పెనుగొండ: టీడీపీ పెద్దలు దేవుడి ఆదాయాన్ని సైతం మింగేసేవారని, నేటికీ అదే తీరులో వ్యవహరించాలని చూస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు విమర్శించారు. బుధవారం వడలిలో రూ.80 లక్షలతో నిర్మించిన సచివాలయం-1, -2 భవనాలను ఆయన ప్రారంభించారు. ఆచంట రామేశ్వర స్వామి ఆలయానికి వందలాది ఎకరాలు ఇచ్చిన దాతలు నేడు సెంటు భూమి లేకుండా ఉన్నవారు చాలా మంది ఉన్నారన్నారని చెప్పారు. కానీ, పెత్తనం చేసిన టీడీపీ నాయకులు మాత్రం ఏటా దేవుడి ఆదాయాన్ని మింగేశారని తెలిపారు. శివరాత్రికి జెయింట్ వీల్, రంగుల రాట్నం వంటి వాటిని వారి సొంత స్థలాల్లో ఏర్పాటు చేసి రూ.6 లక్షలు నుంచి రూ.8 లక్షల వరకూ గుంజేసేవారని గుర్తుచేశారు. దీని కోసం ప్రభుత్వ స్థలాన్ని పూడ్చి టెండరు ద్వారా దేవుడికి ఆదాయం పెంచితే, కోర్టులకు వెళ్లి ఆపడానికి ప్రయత్నించారని విమర్శించారు. అటువంటి వారికి మాజీమంత్రి పితాని సత్యనారాయణ వత్తాసు పలికుతున్నారని తెలిపారు. పెనుగొండలో కాపు కమ్యూనిటీ భవనాన్ని, రూ.80 లక్షలతో చిన్నంవారిపాలెంలో నిర్మించిన రహదారులను, రూ.40 లక్షలతో చెరుకువాడలో నిర్మించిన ఆర్బీకేను, ఇలపర్రులో రూ.80 లక్షలతో నిర్మించిన డ్రెయినేజీలు, రహదారులను, కొఠాలపర్రులో సచివాలయ భవనం, రజక కమ్యూనిటీ భవనం, డ్వాక్రా సమాఖ్య భవనం, గడపగడపకు మన ప్రభుత్వంలో నిర్మించిన రహదారులు, డ్రెయినేజీలను ఎమ్మెల్సీ రవీంద్రతో కలిసి శ్రీరంగనాథరాజు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ పోడూరి గోవర్ధన, సర్పంచ్‌లు కాసాని విజయలక్ష్మీ పెద్దిరాజు, నక్కా శ్యామలాసోనీ, ఎంపీటీసీలు రెడ్డి గణేశ్వరరావు, చిటికెన గంగాభవానీ బాబీ, మద్దింశెట్టి లక్ష్మి, పడమట లలిత మధు, సొసైటీ అధ్యక్షుడు రంభ సూర్యనారాయన, మడు శ్రీనివాసరావు, బండారు దుర్గా ప్రసాద్, కూన సూర్యప్రకాష్, మండల కన్వీనరు నల్లిమిల్లి బాబిరెడ్డి, తిక్కిరెడ్డి పవన్‌కుమార్, గాజుల బులిపుల్లారావు, ఆసు వెంకటేశ్వరరావు, లింగోలు భాస్కరరావు, త్సవటపల్లి బుజ్జి, జద్దుశేషు, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, వైస్ ఎంపీపీలు పులిదిండి వెంకటేశ్వరరావు, తోలేటి శ్రీను, కాకిలేటి బాపిరాజు, దివి గణపతి, మైలే ఏసురత్నంలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆలోచనలకు అనుగుణంగా పాలన

ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్‌ప్రసాద్



ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్‌ప్రసాద్‌ను సత్కరిస్తున్న గోపి, ఉమాబాల, ఎస్సీ ప్రజాప్రతినిధులు

పాలకొల్లు అర్బన్: బాబాసాహెబ్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచనలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ప్రశంసించారు. పాలకొల్లు మండలం పూలపల్లి అంబేడ్కర్ భవనంలో బుధవారం రాత్రి నిర్వహించిన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎస్సీ మాల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని రాజ్యాంగం దళితులకు కల్పించిన హక్కుల అనే అంశంపై మాట్లాడారు. విద్య, వైద్యంతో పాటు పేదలందరికీ ఇళ్లు నిర్మించిన ఘనత దేశంలో సీఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. శ్మశానవాటికలు లేవని సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లడంతో ప్రతి గ్రామంలోనూ ఎస్సీలకు ఎకరం భూమి శ్మశాన వాటిక కోసం కేటాయించడానికి జీఓ విడుదల చేశారని వెల్లడించారు. వైఎస్సార్ సీపీ నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల మాట్లాడుతూ రాజ్యాంగంలో సీఎం జగన్ రాజకీయ పదవుల్లో సామాజిక న్యాయం పాటించారన్నారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి మాట్లాడుతూ పేదలకు, పెత్తందార్లకు జరిగే యుద్ధంలో వైఎస్సార్ సీపీని గెలిపించడానికి దళితులంతా సిద్ధం కావాలని కోరారు. 27 దళిత స్కీమ్‌లు రద్దు చేశారని ఎమ్మెల్యే నిమ్మల చేస్తున్న దుష్ప్రచారాన్ని దళితులంతా తిప్పికొట్టాలన్నారు. టిడ్కో గృహాల్లో టీడీపీ నేతలు భారీ ఎత్తున అవినీతి చేశారని, ఎమ్మెల్యే నిమ్మల అబద్ధాన్ని నిజం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్‌ప్రసాద్, ఎంపీ అభ్యర్థి ఉమాబాల, నియోజకవర్గ ఇన్‌చార్జి గోపిలను గజమాలలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్యవరప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు చీకటమిల్లి మంగరాజు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి మద్దా చంద్రకళ, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, నాయకులు విప్పర్తి ప్రభాకరరావు, ఎం మైఖేల్‌రాజు, బండి సుందర రామూర్తి, ఉచ్చుల స్టాలిన్, గుమ్మాపు పెద్దిరాజు, వైస్ ఎంపీలు పడవల సునీల్ బాబు, గొల్లపల్లి శ్రీనివాసరావు, వార్డు ఇన్‌చార్జ్ ఉప్పె పండుబాబు, మానుకొండి శ్రీనుబాబు, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

పోడూరు: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్సీ వంకా రవీంద్ర పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో రవీంద్ర ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం చక్కని వేదికని ఆయన అన్నారు. జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సుమంగళి సాగర్‌లు మాట్లాడుతూ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వైస్ ఎంపీపీలు ఇందుకూరి సీతారామరాజు, గుబ్బల సత్యనారాయణ, ఎంపీడీఓ డి.సుహాసిని, తహసీల్దార్ ఎం.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకూ సాగునీరందేలా ప్రణాళిక

మొగల్తూరు: శివారు చేలకూ సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ఎంపీపీ అందే సూర్యావతి అనివార్య కారణాల వల్ల సమావేశానికి రాలేకపోవడంతో ఆయన సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ ఏఈ హరికిషన్ మాట్లాడుతూ మొగల్తూరు మండలంలో ప్రతి ఎకరాకూ సాగునీరందించేలా ప్రణాళిక సిద్ధం చేశామని, చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సూచనల మేరకు వంతులవారీ విధానం అమలు చేస్తున్నామని చెప్పారు. వ్యవసాయాధికారి అబ్దుల్ రహీమ్ మాట్లాడుతూ గతేడాది పంట నష్టపోయిన 247 మంది రైతులకు రూ.17 లక్షల పరిహారం అందించామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు లక్ష్మీ పార్వతి మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష, పల్స్‌పోలియో కార్యక్రమం వివరాలను వెల్లడించారు. హౌసింగ్ ఏఈ ఫణీంద్ర మాట్లాడుతూ మండలంలోని మొదటి విడతలో 2270 గృహాలు మంజూరుకాగా 1400 మంది నిర్మాణాలు పూర్తయ్యాయని, మరో 400 గృహ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, 372 గృహ నిర్మాణాలు చేపట్టాల్సి ఉందని వివరించారు. రెండో విడతలో 1,359 మంది లబ్ధిదారులను గుర్తించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు. కవురు సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ, జనసేన నాయకులు



గూడూరి ఉమాబాల, గుడాల గోపి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ, జనసేన నాయకులు

యలమంచిలి: కులమతాలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే తెలుగుదేశం, జనసేనతో పాటు ఇతర పార్టీల వారిని వైఎస్సార్ సీపీలోకి ఆకర్షిస్తున్నాయని వైఎస్సార్ సీపీ నరసాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి గూడూరి ఉమాబాల అన్నారు. మండలంలోని వడ్డిలంక గ్రామానికి చెందిన తెలుగుదేశం, జనసేన నాయకులు బుధవారం వైఎస్సార్ సీపీ నరసాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి గూడూరి ఉమాబాల, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఉమాబాల, గోపి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో చేరికలు ఇవి ఆరంభం మాత్రమే అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన అనంతరం ఉప్పెనలా చేరికలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో వడ్డిలంక వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆరుమిల్లి లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యులు ఇసుకపల్లి శ్రీధర్‌వర్మ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళ కార్యదర్శి మద్దా చంద్రకళ, వైఎస్సార్ సీపీ నాయకులు శీలం రామారావు, టి.ప్రవీణ్ తదితరులు ఉన్నారు.